**గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ రాజా ఎలాంగో**

**క్రిమినల్ అప్పీలు నెంబరు.171/2016**

**తీర్పు:**

III వ అదనపు జిల్లా జడ్జి మరియు సెషన్స్ జడ్జి, రంగారెడ్డి జిల్లా, తేదీ.12-11-2015న నిందితులుఎ1 నుండి ఎ6 – ప్రతివాదులు 2 మరియు 7లను, ఎస్.సి.నెం.538/2013లో ఐ.పి.సి సెక్షన్ 304-బి క్రింద శిక్షింపదగు నేరమునకు నిరపరాధులుగా పేర్కొన్న ఉత్తర్వును సవాలు చేస్తూ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సిఆర్పిసి ) సెక్షన్ 372 క్రింద ప్రస్తుత అప్పీలుదారు/ఫిర్యాదీల చే ప్రస్తుత క్రిమినల్ అప్పీలు దాఖలు చేయబడినది.

2. క్లుప్తంగా, నిందితులు/ప్రతివాదులు 2 నుండి7లపై ఆరోపణలు ఏమనగా, తేదీ 22-11-2012న 21.00 గంటలకు, వరంగల్ జిల్లా, రఘునాథ్ పల్లి మండలానికి చెందిన పుల్లపు యాదగిరి, తనకు 5 గురు కుమార్తెలు ఇద్దరు కొడుకులు ఉన్నారని పేర్కొనుచూ, తేదీ 19-04-2012న శివరాత్రి రాజును వివాహం చేసుకొన్న రజిత తన నాల్గవ కుమార్తె అని అల్వాల్ పోలీసు ముందు ఫిర్యాదు చేసెను. పెండ్లి సందర్బములో, (ఒప్పుకున్న మొత్తము రూ.2,50,000/-పై) అతను రూ.2,25,000/-లు, 3 తులాల బంగారం, పాత్రలు

మొదలగునవి ఇచ్చెను. మిగిలిన వరకట్నం మొత్తం రూ.25,000/–లు తర్వాత చెల్లించుటకు అంగీకరించెను. పెండ్లి జరిగిన తేది నుండి పేర్కొన్న మిగిలిన కట్నము కొరకు ఆమె భర్త, అత్తగారు, మామగారు. అత్తగారి చిన్న సోదరి, మరియు వదిన,ద్వారా అతని కూతురు, మిగిలిన కట్నం కొరకు హింసించబడినది.రెండు మూడు పర్యాయములు మిగతా కట్నం కొరకు గట్టిగా అడుగుచూ, అతనితో ఫోన్లో మాట్లాడినారు మరియు తను డబ్బు ఇచ్చుటలో విఫలమైతే, అతని కూతుర్ని అతనింటికి పంపివేస్తామని కూడా బెదిరించినారు.అతని కూతురు కూడా, హింసకు గురైన విషయం చెప్పియున్నది. ఆ తర్వాత, తేదీ 25–11–2012 న సదరు మొత్తమును చెల్లించుటకు అతను ఒప్పుకొనెను.

తేదీ 22–11–2012న అతని కూతురు నుండి, ఫోన్ కాల్ అందుకున్నట్లు, మరియు అత్తమామలకు రూ.25,000/– ఇవ్వక పోయినట్లయితే వారు ఆమెను చంపి వేస్తారని పేర్కొనెను.అదే రోజున మధ్యాహ్నం 3.30గంటలకు అతని కూతురు ఉరి వేసుకుని చనిపోయినట్లు అతని అల్లుడి నుండి ఫోన్ వచ్చినది.వెంటనే అతను తన కూతురు ఇంటికి వెళ్ళెను మరియు ఆమె శవం నేలపై పడి ఉండుటను చూసెను. మరియు పైన పేర్కొన్న వ్యక్తులందరూ తన కూతురిని చంపారని అతను అనుమానించెను. అందుచేతనే, ఈ ఫిర్యాదు.

3. మేడ్చల్, సైబరాబాద్ లోని VI మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్, ఐపిసి సెక్షన్ 304–బి క్రింద ఎ–1 నుండి ఎ–6లకు వ్యతిరేకముగా, శిక్షపింపదగు నేరములపై, ఈ కేసును స్వీకరించినారు. కేసు, సెషన్స్ కోర్టు అధికార పరిధిలో ఉన్నందున సిఆర్పిసి , సెక్షన్ 209 క్రింద కార్య విధానాన్ని అనుసరించిన తర్వాత, ప్రాజ్ఞ మేజిస్ట్రేట్ సెషన్స్ కోర్టుకు పంపెను, ఐపిసి సెక్షన్ 304–బి క్రింద నేరమునకు నిందితులపై ఎస్.సి.నెం.538/2013గా కేసు నమోదు చేసెను. విచారణ కొరకు, చట్ట ప్రకార పరిష్కారము కొరకు రంగారెడ్డి జిల్లా, ప్రాజ్ఞ 3వ అదనపు జిల్లా మరియు సెషన్సు జడ్జికి పంపెను.

4. నిందితులు హాజరైన మీదట, నిందితులపై ఐపిసి., సెక్షన్ 304–బి క్రింద, విచారణ కోర్టు ఆరోపణలను నమోదు చేసి, వారి మాతృ భాషలో వారికి చదివి వివరంగా వినిపించగా, దానిపై వారు నిరపరాధులుగా వాదించి, కేసును విచారణకు కోరినారు.

5. వారి కేసు రుజువు చేయుటకు, ప్రాసిక్యూషన్ పి.డబ్ల్యు. 1 నుండి 11లను పరీక్షించి, మరియు ఇ.ఎక్స్.పి.1 నుండి పి.9 వరకు గుర్తించబడెను. ప్రతివాదుల తరపున ఎటువంటి మౌఖిక సాక్ష్యము నివేదించబడలేదు, కానీ పి.డబ్ల్యులు.1 మరియు 3ల యొక్క ప్రతి–పరీక్షలో ఎక్స్–బిట్.డి–1 నుండి డి–3 లు

గుర్తింపబడినవి.

6. ప్రాసిక్యూషన్ ప్రవేశ పెట్టిన మౌఖిక మరియు వ్రాత పూర్వక సాక్ష్యములను పరిశీలించిన మీదట, విచారణ కోర్టు ఐ.పి.సి. సెక్షన్ 304–బి క్రింద శిక్షింపదగు నేరమునకు నిందితులను నిర్దోషులుగా కనుగొని, సదరు నేరమునకు నిర్దోషులుగా నిర్ణయించెను.సదరు తీర్పు వలన వ్యధితుడైన ఫిర్యాదుదారు ప్రస్తుత అప్పీలును దాఖలు చేసెను.

7. పిటిషనరు యొక్క ప్రాజ్ఞ న్యాయవాది యొక్క మరియు, మొదటి ప్రతివాది యొక్క అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్, మరియు ప్రతివాదులు 2 నుండి7/ఎ–1 నుండి ఎ6 ల ప్రాజ్ఞ న్యాయవాదుల యొక్క వాదనలు వినినారు.

8. ప్రాసిక్యూషన్ ప్రవేశపెట్టిన మొత్తం సాక్ష్యమును పరిగణించి, కేసును రుజువు చేయుటలో ప్రాసిక్యూషన్ విఫలమైనదని నిర్ధారణకు వచ్చెను. ప్రాజ్ఞ ట్రయల్ జడ్జి సాక్షుల యొక్క సాక్ష్యములను , ప్రధానముగా మృతుని యొక్క సమీప బంధువుల సాక్ష్యమును నమ్మకపోవడానికి గల కారణాన్ని, రికార్డు చేసినారు.ప్రాజ్ఞ విచారణ న్యాయమూర్తి ఈ క్రింది విధంగా రికార్డు చేసెను:

"14. ఐపిసి., సెక్షన్ 304–బి ప్రకారం, అదనపు కట్నం కొరకు మృతురాలు క్రూరత్వమునకు గురిచేయబడినట్లు, ఆమె చావుకు ముందు ఆమె భర్త ద్వారా, లేక ఆమె భర్త బంధువు ద్వారా, ఆమె కౄరత్వము లేక వేధింపునకు గురి కాబడినట్లు, ప్రాసిక్యూషన్ రుజువు చేయవల్సి ఉండును. లిగేచర్ గుర్తు తప్ప మృతురాలి శరీరం పైన ఏ ఇతర గాయములు లేవు, అది ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తుంది. పి.డబ్ల్యు–4 (బి.సునీత) ప్రకారం,ఆమె మృతురాలి ఇంటికి చేరిన సమయానికి ఎ–1 నుండి ఎ–6 లు అక్కడున్నట్లు ఆమె తెలుసుకున్నారు. ఎ–1 నుండి ఎ–6లు నేరము చేసియున్నట్లయితే, నేర స్థలములో వారి గురించి ప్రశ్న తలెత్తదు.ప్రతివాది న్యాయవాది, మృతురాలికి ఆత్మహత్య చేసుకొను బలహీనత ఉన్నదని వాదించినప్పటికి, దానిని నిరూపించుటకు, ఏవిధమైన మౌఖిక లేక సాక్ష్య పత్రములను సమర్పించలేదు. అదనపు కట్నంగా ఒక లక్ష రూపాయలు నిందితులు డిమాండ్ చేస్తున్నారను, ప్రశ్నకు మృతురాలుని హింసకు గురిచేసినందు వలన ఆమె ఆత్మహత్యకు పూనుకున్నట్లు ప్రాసిక్యూషన్ రుజువు

చేయలేదు.సి.ఆర్.పి.సి.161 వాంగ్మూలములో, నిందితులు ఒక లక్షరూపాయలు అదనపు కట్నంను డిమాండ్ చేసినట్లు, పి.డబ్ల్యు.లు. 1 నుండి 4లు పోలీసుల సమక్షంలో చెప్పలేదు.అంతే కాకుండా మృతురాలిని, నిందితులు ఏవిధంగా హింసించినది ప్రత్యేకంగా వారు చెప్పలేదు. మృతురాలిని నిందితులు కొట్టినట్లు వాంగ్మూలమిచ్చినప్పటికీ, పి.డబ్ల్యు.1 దానినే 161 సి.ఆర్.పి.సి. స్టేట్మెంట్ లో పేర్కొనలేదు.161 సి.ఆర్.పి.సి. వాంగ్మూలములో, మృతురాలు మానసిక వేధింపునకు గురి చేయబడినట్లుగా , మరియు తన కూతురును కట్నం సొమ్ము చెల్లించమని కోరుతూ అతనికి రెండు మూడు పోన్ లు వచ్చినవి అని ఆరోపించినారు.

దీనిని నిరూపించుటకు ఎ-1 మరియు పి.డబ్ల్యు-1 యొక్క సెల్ ఫోన్లను స్వాధీనము చేసుకోవడం అవసరము.పి.డబ్ల్యు-1 మరియు ఎ-1ల ఫోన్లను స్వాధీనము చేసుకొనుటలో పోలీసులు విఫలమైనందున, ఈ వాస్తవం నిరూపించబడలేదు.ఈ వాస్తవం నిరూపించబడలేదు. పి.డబ్ల్యు-1 మధ్యాహ్నం 2:00 గంటలకు వచ్చిన పోన్ లో కట్నం సొమ్ము

చెల్లించనట్లయితే, ఆమెను చంపుతామని బెదిరించినట్లు నిందితురాలు పేర్కొనెనని, దానిపై అతను కట్నం సొమ్ము నిందితునికి చెల్లించెదనని నమ్మకంగా చెప్పినట్లు ఆరోపించబడినది .పి.డబ్ల్యు-1 సొమ్మును చెల్లిస్తానని ఎందుకు నమ్మకంగా చెప్పినట్లు, మరియు మృతురాలు ఆత్మహత్య చేసుకొనుటకు ఏది కారణమో తెలియుటలేదు . అందువలన , మృతురాలు చావుకు చాలా

ముందు , నిందితుడు డిమాండ్ చేసిన

అదనపు కట్నం ఆత్మహత్య చేసుకొనుటకు కారణమని రుజువు కాలేదు. మృతురాలి చావు అత్తమామల ఇంట్లో జరిగిప్పటికీ , నిందితుడి ద్వారా చేయబడిన అదనపు కట్నం డిమాండ్ కారణంగా ,

మరియు పి.డబ్ల్యు-1 అదనపు

కట్నం చెల్లించడంలో విఫలమైనందున ఆమె

ఆత్మహత్య చేసుకుందని అర్థము

కాదు.అందువలన, ఐపి్ోసి సెక్షన్ 304-బి క్రింద మూల అంశములను సంతృప్తి పర్చుటలో నిందితుని నేరమును రుజువు చేయుటలో ప్రాసిక్యూషన్ ఘోరంగా విఫలమైనది , అందువలన నిర్ధోషులుగా పేర్కొనుటకు

నిందితులు అర్హులై ఉన్నారు. ఆ ప్రకారం, ఈ అంశమునకు సమాధానము ఇవ్వబడినది ."

2. కోర్టు ముందు చేయబడిన ఆరోపణలు ఐపి,సి సెక్షన్ 304 క్రింద ఒక నేరమును ఆకర్షించు ఉద్దేశ్యముతో చేయబడినవని, ప్రాజ్ఞ విచారణ న్యాయమూర్తి అభిప్రాయము.సి.ఆర్.పి.సి. సెక్షన్ 161 క్రింద పరీక్షించబడినప్పుడు అది సాక్షుల ద్వారా ఈ విషయాన్ని పేర్కొనబడ లేదు.సాక్షాధారములు, వైరుధ్యమైనవేతప్ప వేరు కాదు, మరియు సదరు ప్రతి వాదులను దొషులుగా చేయు ఉద్ధేశ్యముతో, సాక్షులు వారి కేసును పెద్దదిగా చేయు ప్రయత్నం చేసినారు మరియు ఐపి ్సీ సెక్షన్ 304-బి క్రింద నేరము యొక్క ముఖ్యంగా ఇమిడి ఉండు అంశములను ప్రాజ్ఞ విచారణ న్యాయమూర్తి పరిగణించెను, అవి క్రింది విధంగా చదువబడును:

> *"ఒక మహిళ యొక్క మరణం సాధారణ పరిస్థితుల కంటే ఏదైనా కాలిన గాయాల వల్ల లేదా ఏదైనా శారీరక గాయాల వల్ల లేదా ఇతర కారణాల వల్ల సంభవించినట్లైతే." ""*
>
> ii. *ii) అటువంటి మరణం వివాహమైన ఏడు సంవత్సరము లోపల జరిగి యుండవలెను;*
>
> iii. *iii)తక్షణమే ఆమె చావుకి ముందు, ఆమె భర్త లేక ఆమె భర్త బంధువులచే కౄరత్వము లేక హింసకు గురిచేయబడినా;*
>
> iv. *iv) ఇటువంటి క్రూరత్వం లేదా వేధింపులు కట్నం*

*డిమాండ్ తో సంబంధం కలిగి ఉండాలి.*

v. *v) వెనువెంటనే ఆమె మరణానికి ముందు ఆమెని అటువంటి క్రూరత్వము గురి చేసినట్లుగా ఉండవలెను. "*

3. 10. ఐపి సి 304–బి లో ఉండాల్సిన ఏ అంశములును ఈ కోర్టులో, ప్రాసిక్యూషన్ నిరూపించలేకపోయినదని ప్రాజ్ఞ విచారణ న్యాయమూర్తి అభిప్రాయపడెను మరియు విచారణ కోర్టు సాక్ష్యములను మరియు రికార్డులను పరిశీలించెను.

ప్రాజ్ఞ విచారణ జడ్జి సరిగా గుర్తించినట్లుగా, సాక్షులు యొక్క మొత్తము సాక్ష్యముతో, దర్యాప్తు అధికారి ఇచ్చిన వాంగ్మూలముతో ఏకీ భావించునట్లుగా లేదు.ప్రాసిక్యూషన్ సాక్ష్యులుగా, సాక్షులు పరీక్షించబడినప్పుడు కోర్టులో చేయబడిన ఆరోపణలు మొదటి సారి చేయబడినవి మరియు ఐపిససి 304 సెక్షన్ క్రింద నేరము ఆపాదించుటకు ఆత్మహత్య చేసుకొనుటకు నడిపించు క్రూరత్వము లేక వేధింపుల గురించి ఎటువంటి సాక్ష్యము లేదు. మరియు అదనపు కట్నం డిమాండ్ మరియు మృతురాలి చావుకు ఎటువంటి సంబంధము లేదు.అందువలన, విచారణ కోర్టు రికార్డు చేసిన ప్రతివాదులు 2 నుండి 7 / ఎ–1 నుండి ఎ–6లపై నిర్ధోషిత్వ ఉత్తర్వు, చట్ట ప్రకారం గానే ఉన్నదనియు మరియు దానిలో జోక్యము చేసుకొనుటకు ఏమి లేదనియు ఈ కోర్టు యొక్క అభిప్రాయము.

4. 9. తదనుసారంగా, క్రిమినల్ అప్పీలు కొట్టివేయబడినది.ఈ క్రిమినల్ అప్పీలులో ఇతర పిటిషన్లు ఏమైనా మిగిలి ఉంటే వాటిని కొట్టివేయబడినవి.

------------------

**రాజా ఇలాంగో, న్యాయమూర్తి**

తేదీః 22 జూలై 2016